నాట

వాఁడివో కంటిరటరే వన్నెలవాఁడు
పైడి మోలముకటారుపరుజులవాఁడు ॥పల్లవి॥

పెద్దకిరీటమువాఁడు పీతాంబరమువాఁడు
వొద్దికఁ గౌస్తుభమణివురమువాఁడు
ముద్దులమొగమువాఁడు ముత్తేలనామమువాఁడు
అద్దిగో శంఖచక్రాల హస్తాలవాఁడు ॥వాఁడి॥

అందిన కటిహస్తము నభయహస్తమువాఁడు
అందెల గజ్జలఁ బాదాలమరువాఁడు
కుందణంపు యీ (?) మకరకుండలంబులవాఁడు
కందువ బాహుపురుల కడియాలవాఁడు ॥వాఁడి॥

నగవుఁజూపులవాఁడు నాభికమలమువాఁడు
మొగపుల మొలనూళ్ళ మొలవాఁడు
చిగురుమోము (వి?) వాఁడు శ్రీ వేంకటేశుఁడు (వాఁడు)
తగు నలమేలుమంగ తాళిమెడవాఁడు. ॥వాఁడి॥ 116